జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
ఆదివారం 08 నవంబర్ 2026 పేజీలు:11



ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ పోలీస్ శాఖ ప్రతిష్టను పెంపొందించాలి: జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు

- పదోన్నతి బాధ్యతను మరింత పెంచుతుంది

గద్వాల నవంబర్ 07(ప్రజా జ్యోతి ప్రతినిధి):

పదోన్నతి అనేది ఉద్యోగ జీవితంలో మరింత బాధ్యతను పెంచడంతో పాటు విధుల పట్ల కొత్త ఉత్సాహాన్ని, నిబద్ధతను కలిగిస్తుందని, తద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు

మిగతా 2 లో

ప్రజా వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ జరపాలి- మంత్రి పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



నాగర్ కర్నూల్ నవంబర్ 7 (ప్రజా జ్యోతి బ్యూరో)

ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి న్యాయం చేయాలని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేయడం, ఒక శాఖ నుంచి మరో శాఖకు పంపిస్తూ దాటవేత ధోరణి అవలంబించడం సహించేది లేదని హెచ్చరించారు.కొల్లాపూర్నియోజకవర్గంలోని కోడేరు మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ తో కలిసి, మంత్రి జూపల్లి కృష్ణారావు మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజా వినతుల పరిష్కారంలో వివిధ శాఖల పనితీరును సమీక్షించారు.ఈ సందర్భంగా ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించకుండా, సరైన విచారణ జరపకుండా పరిష్కరించినట్లు చూపించడం లేదా పరిష్కారంలో జాప్యం చేయడంపై మంత్రి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యంగా కొల్లాపూర్ ఆర్డీఓ బన్సీలాల్, కోడేరు తహసీల్దార్ పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఎందుకు వస్తోందని అధికారులను ప్రశ్నించారు.

మిగతా 2 లో..



అభివృద్ధికి అడ్డుపడడం కాదు చేతనైతే బహిరంగ చర్చకు రండి

- రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

- 3 కోట్ల నిధులతో నిర్మాణం చేసిన సిసి రోడ్, డ్రైనేజ్ లను ప్రారంభించిన మంత్రి

- అభివృద్ధిలో మఖ్తల్ నియోజకవర్గం అగ్రగామిగా నిలుస్తోంది



మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 07 (ప్రజా జ్యోతి):

మఖ్తల్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను అడ్డుకునే ప్రయత్నాలు ఎన్ని చేసినా వెనక్కి తగ్గేది లేదని, ఎన్ని అడ్డంకులు ఎదురైనా మఖ్తల్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలుపుతానని రాష్ట్ర పశు సంవర్ధక మత్స్య క్రీడల యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మఖ్తల్ మున్సిపాలిటీ కేంద్రంలోని 7వ వార్డులో మఖ్తల్ మండల కేంద్రం నుండి గుర్లపల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి ఆ గ్రామ ప్రజలు,7వ వార్డు కాలనీ ప్రజలు గుంతల మయంగా ఉన్న రహదారిపై వెళ్లేందుకు గత కొన్ని సంవత్సరాలుగా నరకయాతన అనుభవించారు.

మిగతా 2 లో..



ప్రజా వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

మొదటిపేజీ తరువాయి

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రాధాన్యత అని, అధికారులు కేవలం అర్జీలు స్వీకరించి రికార్డుల్లో నమోదు చేయడంతో తమ బాధ్యత ముగిసినట్లు భావించరాదని అన్నారు. ప్రతి ఫిర్యాదుపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, వాస్తవాలను నిర్ధారించి, అర్హులకు న్యాయం చేయాలని ఆదేశించారు.కోదేరు మండలంలో వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 395 ప్రజా వినతులు అందినట్లు సమీక్షలో వెల్లడైంది. శాఖల వారీగా పరిశీలిస్తే రెవెన్యూ శాఖకు 62, వ్యవసాయ శాఖకు 4, ఆర్‌డబ్ల్యూఎస్ అండ్ ఎస్‌కు 22, విద్యాశాఖకు 4, డీఆర్‌డీఓకు 14, దేవాదాయ శాఖకు 11, మహిళా శిశు సంక్షేమ శాఖకు 5, గృహ నిర్మాణ శాఖకు 21, నీటిపారుదల శాఖకు 29, పంచాయతీరాజ్ శాఖకు 116, విద్యుత్ శాఖకు 14, ఆర్టీసీకి 8, ఇతర శాఖలకు 85 వినతులు అందాయి.వీటిలో 210 వినతులు ఇంకా విచారణ, పరిష్కార దశలో ఉన్నట్లు పేర్కొన్నారు. రెవెన్యూ శాఖలో 25, పంచాయతీరాజ్ శాఖలో 73, ఇతర శాఖల్లో 45 వినతులు పెండింగ్‌లో ఉన్నట్లు వెల్లడైంది.ప్రజల నుంచి వచ్చిన వినతులను ప్రాధాన్యత క్రమంలోపరిష్కరించాలని, ముఖ్యంగా భూ సమస్యలు, తాగునీరు, రహదారులు, విద్యుత్, సాగునీరు, ఇళ్ల నిర్మాణం వంటి మౌలిక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి సూచించారు.ప్రజా ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా పనిచేస్తోందని, అదే బాధ్యత అధికార యంత్రాంగంలోనూ కనిపించాలని మంత్రి అన్నారు. ప్రతి వినతికి సంబంధించి తీసుకున్న చర్యలు, పరిష్కారానికి పట్టే సమయం, పెండింగ్‌లో ఉండటానికి గల కారణాలను స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు.క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకోవాలని, అవసరమైతే సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సమస్యలకు పరిష్కారం చూపాలని ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే ఇబ్బందులు లేకుండా అధికారులు చొరవ తీసుకోవాలని, ప్రజలకు మెరుగైన పాలన అందించడమే లక్ష్యంగా మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారుల పనితీరును సమీక్షిస్తామని మంత్రి తెలిపారు.జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వ అధికారులు జవాబుదారితనంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించడంతో పాటు, వారి అవసరాలను గుర్తించి సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.ప్రజలు తమకు ఎదురయ్యే భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, ఇతర ప్రభుత్వ సేవలకు సంబంధించిన సమస్యలను రాతపూర్వకంగా సంబంధిత అధికారులకు అందజేయాలని కలెక్టర్ కోరారు. ప్రజలు సమర్పించిన వినతులపై అధికారులు స్పందించకపోయినా, సమస్యల పరిష్కారంలో జాప్యం జరిగినా, సంబంధిత అధికారులు పట్టించుకోకపోయినా తన దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రజల నుంచి అందిన ప్రతి వినతిని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, సమస్య స్వభావాన్ని గుర్తించి, అవసరమైన విచారణ చేపట్టి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు.ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, వారి అవసరాలను గుర్తించి సమస్యలను పరిష్కరించడం అధికారుల ప్రధాన బాధ్యత అని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య అనుసంధానంగా ప్రభుత్వ ఉద్యోగులు విధులు నిర్వహించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలపై సానుకూలంగా స్పందించాలని.ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పెంపొందించడం లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆదేశించారు.అనంతరం “మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి పండుగ” అనే రూపొందించిన పోస్టర్‌ను రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్‌లు అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాల్లో దీపావళి పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకునేలా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల ప్రాధాన్యతను గుర్తించాలని వారు ఈ సందర్భంగా సూచించారు.



అభివృద్ధికి అడ్డుపడడం కాదు చేతనైతే బహిరంగ చర్చకు రండి

మొదటిపేజీ తరువాయి

అయితే ఏడవ వార్డు కౌన్సిలర్ కలాల్ శ్రీవిద్య నీలగౌడ్ ప్రజలు పడుతున్న ప్రధాన సమస్యలను మంత్రి వాకిటి శ్రీహరి దృష్టికి తీసుకువెళ్లగా గుర్లపల్లి రోడ్డు సమస్యను పరిష్కరించేందుకు మంత్రి వాకిటి శ్రీహరి మూడు కోట్ల మంజూరు చేసి పనులు ప్రారంభించిన డబుల్ లేయర్ సిసి రోడ్,డ్రైనేజీ నిర్మాణం పూర్తి కావడంతో మంత్రి వాకిటి శ్రీహరి సిసి రోడ్,డ్రైనేజీ లను అనంతరం వార్డు కౌన్సిలర్ కలాల్ శ్రీవిద్య నీలాగౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సభలో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా రహదారి సరిగ్గా లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి ఇచ్చినటువంటి సిసి రోడ్, డ్రైనేజీ పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధిగా ప్రజలకు సేవ చేసే అవకాశం లభించిందని, ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ నిరంతరం అభివృద్ధి పనులు చేస్తున్నానని తెలిపారు. తనను విమర్శించే వారికి ఒక్కటే సూచన చేస్తున్నానని, పని చేసే వారిని వెనక్కి నెట్టే ప్రయత్నం చేయవద్దని, వ్యక్తులను మానసికంగా వేధించవద్దని హితవు పలికారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా అంతకంటే వేగంగా ముందుకు సాగుతానన్నారు. మఖ్తల్ అభివృద్ధి విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని మంత్రి తేల్చిచెప్పారు. ఎవరిని అడ్డంకులు కలిగించిన ఇప్పటికే పట్టణ అభివృద్ధి కోసం ఇప్పటికే రూ.45 కోట్లు ఖర్చు చేశామని, నియోజకవర్గంలో సుమారు రూ.2,200 కోట్ల విలువైన అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని మంత్రి వెల్లడించారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు మఖ్తల్ కు 200 కోట్ల అభివృద్ధి నిధులు కూడా రాని పరిస్థితి ఉండేదని, కానీ ప్రస్తుత మూడేళ్లలో ప్రజల ఆశీస్సులతో వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టే అవకాశం లభించిందని పేర్కొన్నారు. నియోజకవర్గంలో రూ.550 కోట్లతో బీటీ రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నామని తెలిపారు. గత ప్రభుత్వాల హయాంలో అభివృద్ధి పేరుతో కొబ్బరికాయలు కొట్టి వెళ్లారే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలకు ఉపయోగపడే పనులు జరగలేదని విమర్శించారు. గతంలో రాష్ట్రంలో ఎక్కడో మరుగున పడిన మఖ్తల్ నేడు తెలంగాణ రాష్ట్రంలోనే అభివృద్ధిలో అగ్రగామిగా నిలుస్తోందని అన్నారు. పట్టణంలోని ప్రతి వార్డులో అభివృద్ధి పనులు చేపట్టేందుకు కౌన్సిలర్లు పోటీపడుతున్నారని, ఇది ప్రజల్లో పెరిగిన అభివృద్ధి ఆకాంక్షకు నిదర్శనమని పేర్కొన్నారు. మఖ్తల్ నియోజకవర్గంలో ఇంత అభివృద్ధి జరుగుతుంటే తాము చేసింది చెప్పుకునేందుకు లేక సోషల్ మీడియా వేదికగా చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోవాలని మంత్రి అన్నారు.నియోజకవర్గంలోని సహజ వనరులను అమ్ముకుంటున్నారంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని మంత్రి ఖండించారు. పేదలు నిర్మించుకునే ఇళ్లు, ప్రభుత్వ అభివృద్ధి పనుల అవసరాల కోసమే ఇసుకను వినియోగిస్తున్నామని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ నిధుల్లోనూ సింహభాగం తెలంగాణ ప్రజలు చెల్లించే పన్నుల రూపంలోనే సమకూరుతోందనే విషయాన్ని ప్రతిపక్షాలు గుర్తించాలని సూచించారు. మంత్రి అనే హోదాను పక్కనపెట్టి ప్రతి ఒక్కరితో కలిసిమెలిసి ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని తెలిపారు. మంచి ఎక్కడ జరిగినా గుర్తించాలని, అభివృద్ధిలోని లోపాలను నిర్మాణాత్మకంగా సూచించాలే తప్ప, చెడును వెతుకుతూ అసత్య ప్రచారాలు చేయడం సరికాదన్నారు. మన రాతలు మనమే మార్చుకోవాలని...ఖామోషీ బహుత్ ఖతర్నాక్ హై అంటూ ప్రజలు కూడా అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. మఖ్తల్ నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై మీడియా వేదికగా బహిరంగ చర్చకు తాను సిద్ధమని మంత్రి ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. మీరు లక్ష ప్రశ్నలు వేసినా ప్రతి ప్రశ్నకు ఆధారాలతో సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. అభివృద్ధి గురించి తెలిసిన ప్రతి ఒక్కరూ ప్రతిపక్షాల విమర్శలకు వాస్తవాలతో సమాధానం చెప్పాలని పిలుపునిచ్చారు.మఖ్తల్ పట్టణంలోని ప్రతి వార్డుకు మెరుగైన రహదారులు, డ్రైనేజీ సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, గ్రామీణ ప్రాంతాల్లోనూ రహదారుల నిర్మాణానికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. విమర్శలకు సమాధానం అభివృద్ధి పనులే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే తన లక్ష్యమని, తెలంగాణ రాష్ట్రంలోనే మఖ్తల్ ను అన్ని రంగాల్లో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దే వరకు విశ్రమించబోనని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఈడ్డి శ్రీనివాస్ గౌడ్, టౌన్ అధ్యక్షులు బి రవి కుమార్, మున్సిపల్ చైర్మన్ వాకిటి మానస హనుమంతు,జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కలల్ రాజేందర్ గౌడ్, వార్డు కౌన్సిలర్ కలాల్ శ్రీవిద్య నీలాగౌడ్, తాసిల్దార్ సతీష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రాజయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగశివ, మైనార్టీ పెద్దలు,ఏడవ వార్డు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ పోలీస్ శాఖ ప్రతిష్టను పెంపొందించాలి: జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు

మొదటిపేజీ తరువాయి

అందించాలని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు అన్నారు.మల్దకల్ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న జి.ఈశ్వరయ్య ఎస్ఐగా పదోన్నతి పొందిన సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ స్వయంగా ఆయనకు ఎస్ఐ హోదాకు సంబంధించిన స్టార్లను తొడిగి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఉద్యోగ జీవితంలో పదోన్నతి అనేది కేవలం పదవిలో ఎదుగుదల మాత్రమే కాదని,బాధ్యతలు మరింత పెరిగే కీలకమైన దశగా భావించాలని సూచించారు. పదోన్నతితో పాటు విధుల పట్ల నిబద్ధత,క్రమశిక్షణ,సేవాభావం మరింత పెంపొందించుకోవాలని అన్నారు.విధులు నిర్వర్తించే క్రమంలో ఆరోగ్యాన్ని కూడా సమానంగా కాపాడుకోవాలని,శారీరకంగా,మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని తెలిపారు.ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని పదోన్నతి పొందిన అధికారికి సూచించారు.

పింఛన్ల వెరిఫికేషన్ పారదర్శకంగా, క్షేత్రస్థాయిలో సమగ్రంగా నిర్వహించాలి

:అదనపు కలెక్టర్ బి.నర్సింగ రావు

- సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత,అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలి

- ఎల్నినో ప్రభావంపై రైతులు అప్రమత్తంగా ఉండాలి







గద్వాల నవంబర్ 07(ప్రజా జ్యోతి ప్రతినిధి):

జిల్లాలో అర్హులైన లబ్ధిదారులకే ప్రభుత్వ పింఛన్లు అందేలా వెరిఫికేషన్ ప్రక్రియను పారదర్శకంగా,నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో సమగ్రంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ బి. నర్సింగ రావు అధికారులను ఆదేశించారు.శనివారం అదనపు కలెక్టర్ ధరూర్ మండల పరిధిలోని నీలహళ్లి,నాగర్ దొడ్డి,నెట్టెంపాడు,ధ్యాగదొడ్డి,మాన్ దొడ్డి, చిన్నిపాడు గ్రామాల్లో పర్యటించి జిల్లా స్థాయి పింఛన్ల వెరిఫికేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పింఛన్లకు సంబంధించిన వివరాలు,లబ్ధిదారుల అర్హతలు,క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉన్న రికార్డులను పరిశీలించారు.ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి లబ్ధిదారుడి వివరాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని,వెరిఫికేషన్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా చూడాలని,పరిశీలనలో గుర్తించిన అంశాలను నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అనంతరం గ్రామాల్లో అమలవుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న పనులను నిర్దేశిత లక్ష్యాల ప్రకారం నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని,పనుల నాణ్యత విషయంలో రాజీ పడకూడదని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన అదనపు కలెక్టర్ ఎల్నినో ప్రభావం,దాని కారణంగా వాతావరణ పరిస్థితుల్లో చోటుచేసుకునే మార్పులు,వ్యవసాయ రంగంపై వాటి ప్రభావాలను వివరించారు. వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు పంటల సాగు,నీటి వినియోగం తదితర వ్యవసాయ కార్యకలాపాల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు.వాతావరణ మార్పుల వల్ల పంటలకు నష్టం వాటిల్లకుండా అప్రమత్తంగా ఉండాలని,వ్యవసాయ శాఖ అందించే సాంకేతిక సలహాలు, సూచనలను పాటించాలని తెలిపారు.అనంతరం గ్రామాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనులను పరిశీలించారు. పనుల పురోగతి,కూలీల హాజరు,పని ప్రదేశాల్లో కల్పిస్తున్న సౌకర్యాలు,పనుల నాణ్యతను సమీక్షించారు.ఉపాధి హామీ పనులను నిర్దేశిత ప్రమాణాల ప్రకారం నాణ్యతతో చేపట్టాలని,కూలీలకు సకాలంలో పని కల్పించడంతో పాటు అవసరమైన సౌకర్యాలు అందించాలని అధికారులను ఆదేశించారు.గ్రామాల్లో అభివృద్ధి పనులు,సంక్షేమ పథకాల అమలుపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని,ప్రభుత్వ సేవలు అర్హులైన ప్రజలకు సమర్థవంతంగా అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు,గ్రామ పంచాయతీ కార్యదర్శులు,ఉపాధి హామీ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన ముడుమాల్ గ్రామ సర్పంచ్



కృష్ణా నవంబర్ 07 (ప్రజాజ్యోతి)

కృష్ణా మండల పరిధిలోని ముడుమాల్ గ్రామ సర్పంచ్ బాలరాజ్ తన అనుచరులతో కలిసి శనివారం బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.?ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరుతున్నారని పేర్కొన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ?పార్టీలో చేరిన సర్పంచ్ బాలరాజ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి మంత్రి వాకిటి శ్రీహరి అందిస్తున్న సహకారంతోనే కాంగ్రెస్‌లో చేరినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గుండెపోటుతో అంజనమ్మ మృతి,కుటుంబానికి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకుల పరామర్శ

కేటీ దొడ్డి నవంబర్ 07(ప్రజా జ్యోతి ప్రతినిధి):

జోగులాంబ గద్వాల జిల్లా కేటీ దొడ్డి మండల పరిధిలోని గువ్వలదిన్నె గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన అంజనమ్మ (30) గుండెపోటుతో మృతి చెందారు. ఆమె మృతి విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు అంజనమ్మ స్వగృహానికి చేరుకుని పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంజనమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కేటీ దొడ్డి మండల ఇన్‌చార్జి, గువ్వలదిన్నెకు చెందిన జంబయ్య, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు దిందప్ప, ఎం. మాశప్ప, కే. నర్సింలు, జె. నర్సింలు, హన్మంతు, పోగుల నర్సింలు, జంబయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు నెలవారీ తనిఖీ

- భద్రతా ఏర్పాట్లపై ఆరా.. అప్రమత్తంగా ఉండాలని పోలీస్ గార్డులకు ఖుష్బూ గుప్తా ఆదేశం

మహబూబ్‌నగర్, నవంబర్ 7(ప్రజా జ్యోతి బ్యూరో):

ఎన్నికల నిర్వహణలో అత్యంత కీలకమైన ఈవీఎంలు, వీవీప్యాట్ యంత్రాల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులకు సూచించారు.శనివారం మహబూబ్‌నగర్ కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈవీఎం గోదామును ఆమె తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం నిర్వహించే నెలవారీ తనిఖీల్లో భాగంగా ఈవీఎం, వీవీప్యాట్ గదులను పరిశీలించి, భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు.ఈ సందర్భంగా గోదాములో ఈవీఎంలు, వీవీప్యాట్ యంత్రాల భద్రతకు చేపట్టిన చర్యలపై సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, భద్రతా విధుల్లో ఏమాత్రం అలసత్వం ప్రదర్శించకూడదని ఆదేశించారు.గోదాములోని ఈవీఎం, వీవీప్యాట్ గదుల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం తనిఖీకి సంబంధించిన సమగ్ర నివేదికను ఎన్నికల సంఘానికి పంపించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ తనిఖీలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, ఆర్డీవో నవీన్, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఈనెల 9న పెద్ద చింతరేవుల ఆంజనేయస్వామి ఆలయంలో

అమావాస్య ప్రత్యేక పూజలు

- ప్రతి భక్తుడికి అన్నప్రసాద వితరణ:

ఆలయ ప్రధాన అర్చకులు ఆద్య చక్రవర్తి కేశవాచార్యులు

గద్వాల నవంబర్ 07(ప్రజా జ్యోతి ప్రతినిధి):





జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల పరిధిలోని పెద్ద చింతరేవుల గ్రామంలో 15వ,శతాబ్దం నుంచి వెలసిన శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ఈనెల 9వ,తేదీ సోమవారం ఆశ్వయుజ అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు ఆద్య చక్రవర్తి కేశవా చార్యులు తెలిపారు. ఈ సందర్భంగా బ్రహ్మ ముహూర్తంలో స్వామివారికి పంచామృత అభిషేకం, ప్రత్యేక ఆకు పూజలు నిర్వ హించనున్నట్లు వెల్లడిం చారు. స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే ప్రతి భక్తుడికి పెద్ద చింతరేవుల అన్నప్రసాద ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.భక్తులందరూ స్వామివారి అన్నప్రసాదాన్ని తప్పనిసరిగా స్వీకరించాలని కోరారు.కార్తీక మాసం ప్రారంభం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్తీక దీపారాధన పూజలు,ఆకు పూజలు,భజనలు,సామూహిక దీపారాధన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.అభిషేక పూజలు,కార్తీక ఆకు పూజలు,ఇతర వివరాల కోసం 9959251123 నంబర్‌లో సంప్రదించాలని ఆలయ ప్రధాన అర్చకులు ఆద్య చక్రవర్తి కేశవాచార్యులు సూచించారు.

యూడైస్ ప్లస్ నమోదుపై ఉపాధ్యాయులకు శిక్షణ

మల్దకల్ నవంబర్ 07(ప్రజా జ్యోతి ప్రతినిధి):





మల్దకల్ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సంబం ధించిన సమగ్ర సమాచారాన్ని యూడైస్ ప్లస్ పోర్టల్‌లో నమోదు చేసే విధానంపై ఉపాధ్యాయులకు మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,మల్దకల్‌లో ఈ కార్యక్రమం జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి జి.సురేష్, సెక్టోరియల్ ఆఫీసర్ ప్రసాద్,ఏపీఓ శ్రీనివాసులు, ఎంఐఎస్ కోఆర్డినేటర్ వెంకటేష్, సీసీఓ విజయ్ నిర్వహించారు.ఈ సందర్భంగా యూడైస్ ప్లస్ పోర్టల్‌లో విద్యార్థుల వివరాలు ,ఉపాధ్యాయుల సమాచారం,పాఠశాలల మౌలిక సదుపాయాలు,విద్యా సౌకర్యాలకు సంబంధించిన వివరాలను నమోదు చేసే విధానంపై అవగాహన కల్పించారు.డేటా ఎంట్రీ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,నమోదు చేసిన సమాచారం ధ్రువీకరించడం,ఎలాంటి తప్పులు లేకుండా వివరాలను నమోదు చేయడం,పెండింగ్‌లో ఉన్న సమాచారాన్ని గడువులోగా పూర్తి చేయడం వంటి అంశాలను వివరించారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి జి.సురేష్ మాట్లాడుతూ,యూడైస్ ప్లస్ సమాచారం ప్రభుత్వ విద్యా ప్రణాళికల రూపకల్పన,పాఠశాలల అభివృద్ధి,విద్యారంగానికి అవసరమైన వనరుల కేటాయింపులో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అందువల్ల ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు,ఉపాధ్యాయుడు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ వాస్తవ సమాచారాన్ని ఖచ్చితత్వంతో నమోదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు, సీఆర్పీలు పరమన్న,పద్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఐదు సూత్రాలను పాటిస్తే లక్ష్యాన్ని సులభంగా చేరుకోవచ్చు:డీఐఈఓ హృదయరాజు



మల్దకల్ నవంబర్ 07(ప్రజా జ్యోతి ప్రతినిధి):

ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్దకల్‌లో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఘనంగా స్వాగత వేడుక (వెల్‌కమ్ పార్టీ) నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలతారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డీఐఈఓ హృదయరాజు మాట్లాడుతూ,బాల్యం నుంచి బాధ్యతా యుతమైన భవిష్యత్తు వైపు అడుగులు వేస్తూ ఉన్నత విద్యను అభ్యసించేందుకు విద్యార్థులు కళాశాలలో చేరారని తెలిపారు. విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలంటే ఐదు ముఖ్యమైన సూత్రాలను పాటించాలని సూచించారు.అవి సమయపాలన,గురువులను గౌరవించడం,తల్లిదండ్రుల పట్ల బాధ్యతగా వ్యవహరించడం,మంచి స్నేహితులను ఎంచుకోవడం, సమాజం పట్ల సేవాభావాన్ని కలిగి ఉండటమని వివరించారు. ఈ ఐదు అంశాలను నిత్యం గుర్తుంచుకుని ఆచరిస్తే అనుకున్న లక్ష్యాలను సులభంగా చేరుకోవచ్చన్నారు. కేవలం మార్కులకే ప్రాధాన్యత ఇవ్వకుండా సంస్కారంతో కూడిన విద్యను అభ్యసించాలని,అలాంటి



నాణ్యమైన విద్య ప్రభుత్వ కళాశాలల్లో లభిస్తుందని పేర్కొన్నారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ శ్రీలతారెడ్డి మాట్లాడుతూ,గత విద్యా సంవత్సరంలో ఉత్తీర్ణత శాతంలో తమ కళాశాల జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిందని తెలిపారు.ఈ ఏడాది కూడా అదే స్థానాన్ని నిలబెట్టుకునేందుకు అధ్యాపకులు,విద్యార్థులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.కళాశాలలో విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు, ఆహ్లాదకరమైన తరగతి గదులు,విశాలమైన ఆటస్థలం,నాణ్యమైన బోధనతో పాటు చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని వివరించారు. కళాశాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆకాం క్షించారు.అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.ఈ కార్యక్రమంలో అధ్యా పకులు నరసింహులు, రామాంజనేయులు





గౌడ్,గోవర్ధన్ శెట్టి, భాగ్యలక్ష్మి,రాఘవేంద్ర, మాధురి, సుధాకర్, శ్రీకాంత్, రంగస్వామి, ఇఫ్తికార్,కమలహాసన్,అధ్యాపకేతర సిబ్బంది హనుమంతు, శ్రీనివాసులు,సుధాకర్,విద్యార్థులు పాల్గొన్నారు.

కైలాసం గుట్టపై భక్తులకు తాగునీటి కష్టాలకు చెక్

- కైలాస గుట్టకు నూతన బోరు మోటర్ ను ప్రారంభించిన చైర్ పర్సన్ రత్నమాల

- కార్తీక మాసాన్ని దృష్టిలో ఉంచుకుని మున్సిపాలిటీ ప్రత్యేక చర్యలు

కల్వకుర్తి, నవంబర్ 8 (ప్రజాజ్యోతి):

కార్తీక మాసంలో కైలాసం గుట్టకు వచ్చే భక్తులకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపాలిటీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. కల్వకుర్తి పట్టణ పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కైలాసం గుట్ట వద్ద భక్తుల సౌకర్యార్థం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన బోర్ మోటారును శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. పవిత్ర కార్తీక మాసంలో కైలాసం గుట్టకు పెద్ద సంఖ్యలో తరలివచ్చే భక్తులు, శివస్వాములు తాగునీటి కొరతతో ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ముందస్తుగా బోర్ మోటార్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులకు అవసరమైన కనీస మౌలిక వసతులు కల్పించడం తమ ప్రాధాన్యతని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,స్థానిక కౌన్సిలర్ పసుల రమాకాంత్ రెడ్డి, నాయకులు శేఖర్ రెడ్డి, పురం మహేష్, రఘు, బాల్‌రాజ్, దున్న భాస్కర్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్ తదితరులు పాల్గొన్నారు.



అల్లానగర్‌లో క్రైస్తవ యువతులపై దాడి అమానుషం.!

- బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు

- శాంతి ర్యాలీకి రాజ్యాంగ హక్కుల సాధన సమితి సంపూర్ణ మద్దతు

మహబూబ్‌నగర్ నవంబర్ 07 (ప్రజా జ్యోతి బ్యూరో):



అల్లానగర్‌లో క్రైస్తవ యువతులపై జరిగిన దాడి ఘటనను రాజ్యాంగ హక్కుల సాధన సమితి (ఆర్ హెచ్ ఎస్ఎస్) తీవ్రంగా ఖండించింది. దాడికి గురైన బాధితులకు తక్షణ న్యాయం చేయడంతో పాటు, ఘటనకు బాధ్యులైన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు సమితి ఉమ్మడి జిల్లా కన్వీనర్ కాశపోగు ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు గట్టు దేవిడ్ మాట్లాడుతూ.. మహబూబ్‌నగర్ పాస్టర్స్ ఫెలోషిప్, కల్వరి యంబి చర్చి కౌన్సిల్ సంయుక్తంగా నవంబర్ 10, 2026న నిర్వహించనున్న శాంతి ర్యాలీకి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. మత స్వేచ్ఛ, వ్యక్తిగత హక్కులు, సమానత్వం, గౌరవప్రదమైన జీవనం ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన హక్కులని పేర్కొన్నారు.

24 గంటలు గడవకముందే నిందితుడి విడుదలపై అభ్యంతరం

సమితి జిల్లా జనరల్ సెక్రటరీ, అడ్వకేట్ జయరాజు మాట్లాడుతూ.. మహిళపై దాడికి పాల్పడిన వ్యక్తిని 24 గంటలు కూడా గడవకముందే జైలు నుంచి విడుదల చేయడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. నిందితుడి విడుదలకు గల కారణాలను ప్రభుత్వం ప్రజలకు స్పష్టంగా వివరించాలని, బాధితులకు న్యాయం జరిగేలా చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

మత సామరస్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే!

మతం పేరుతో దాడులు, బెదిరింపులు, వివక్షకు పాల్పడటం ప్రజాస్వామ్య విలువలకు, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని నాయకులు స్పష్టం చేశారు. రాష్ట్రంలో అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవంతో, శాంతియుతంగా జీవించే వాతావరణాన్ని ప్రభుత్వం పరిరక్షించాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.క్రైస్తవులు, పాస్టర్లు, సువార్తికులపై దాడులు జరిగినప్పుడు కుల, మత, సంఘ విభేదాలకు అతీతంగా క్రైస్తవ సమాజం ఐక్యంగా స్పందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.పాలమూరు ఐక్యవేదిక అధ్యక్షుడు తిమ్మన్న మాట్లాడుతూ.. నవంబర్ 10న నిర్వహించే శాంతి ర్యాలీకి క్రైస్తవ పాస్టర్లు, సంఘ పెద్దలు, మైనారిటీ నాయకులు, యువత, మహిళలు, ప్రజాస్వామికవాదులు, ప్రజాసంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు.

రాజ్యాంగబద్ధంగా పోరాటం కొనసాగిస్తాం

"మత స్వేచ్ఛ ప్రతి పౌరుడి రాజ్యాంగ హక్కు. శాంతి, సామరస్యం, పరస్పర గౌరవం సమాజానికి ఎంతో అవసరం. క్రైస్తవుల హక్కుల పరిరక్షణ కోసం, దాడులకు గురైన బాధితులకు న్యాయం జరిగే వరకు రాజ్యాంగబద్ధంగా, ఐక్యంగా మా పోరాటం కొనసాగిస్తాం" అని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రెవ. హెచ్. జైపాల్, దాసరి సామెల్ ప్రభాకర్, కాంగ్రెస్ క్రిస్టియన్ మైనారిటీ టౌన్ నాయకులు, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్, జగన్, ఆనంద్, కిషోర్ తదితర క్రైస్తవ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలపై ప్రశ్నిస్తే అక్రమ కేసులా

ఉట్కూర్ పోలీస్ స్టేషన్ ఎదుట బిఆర్ఎస్ నిరసన

ఊట్కూర్, నవంబర్ 7,(ప్రజాజ్యోతి):

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్లు గడుస్తున్నా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు కోరం శివరెడ్డి, మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి తీవ్రంగా విమర్శించారు.ఆరు గ్యారంటీల అమలుపై ప్రశ్నించినందుకు తమ పార్టీకి చెందిన 11 మంది నాయకులపై పోలీసులు అక్రమంగా కేసులు నమోదు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ 2026 సెప్టెంబర్ 7వ తేదీన ఊట్కూర్ చెక్ పోస్ట్ చౌరస్తా వద్ద ఆరు గ్యారంటీల అమలును డిమాండ్ చేస్తూ శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈ నిరసన నేపథ్యంలోనే తమ పార్టీకి చెందిన 11 మంది నాయకులపై పోలీసులు కేసులు నమోదు చేశారని పేర్కొన్నారు.మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయడంతో పాటు, రైతుబంధు స్థానంలో రైతు భరోసా పథకం కింద ఎకరాకు రూ.15 వేల చొప్పున అందిస్తామన్న హామీని అమలు చేయకుండా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగులకు ఐదు డీఏలు పెండింగ్ లో ఉన్నాయని, పీఆర్సీ అమలు కూడా ఇంకా పూర్తి కాలేదని, ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రతిపక్షంగా తమ బాధ్యత అని, ప్రశ్నించే గొంతుకలను కేసులతో అణచివేయాలని చూస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ



బలమైన ప్రతిపక్షంగా ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో ఉపసర్పంచ్ రహమాన్, సమీ, తరుణ్ బిజ్వర్ గ్రామ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఓట్లతో గెలవలేక నామినేటెడ్ పదవులా.?

- తొమ్మిది సింగిల్ విండోల చైర్మన్ల నియామకంపై ఆల వెంకటేశ్వర్ రెడ్డి ధ్వజం

- రైతుల ఓట్లను దొంగిలిస్తున్న కాంగ్రెస్.. ఎండిన పంటలకు ఎకరాకు రూ.30 వేల పరిహారం చెల్లించాలి

- పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేయాలి..

సీఎం పర్యటనలోనే కరువు పరిహారం ప్రకటించాలని డిమాండ్

మహబూబ్‌నగర్, నవంబర్ 07 (ప్రజా జ్యోతి బ్యూరో):

రైతుల ఓట్లతో గెలవాల్సిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏ సిఎస్) చైర్మన్, డైరెక్టర్ పదవులను నామినేటెడ్ పద్ధతిలో భర్తీ చేయడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తొమ్మిది సింగిల్ విండోలకు నామినేటెడ్ పద్ధతిలో చైర్మన్లు, డైరెక్టర్లను నియమించడం అసలైన ఓటు చోరీ కాదా? అని ప్రశ్నించారు. భూత్పూర్ మండల కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఓటు చోరీపై ఢిల్లీలో ధర్నాలు.. ఇక్కడ పదవుల కేటాయింపులేంటి.?

ఢిల్లీలో ఓటు చోరీ అంటూ ధర్నాలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు, రాష్ట్రంలో రైతుల ఓట్లతో ఎన్నిక కావాల్సిన సింగిల్ విండో పదవులను నామినేటెడ్ పద్ధతిలో ఎలా భర్తీ చేస్తారని ఆల ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి తమ గెలుపుపై నమ్మకం లేకనే ఎన్నికలకు వెళ్లకుండా నామినేటెడ్ పదవులు కట్టబెట్టిందని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తొమ్మిది సింగిల్ విండోలను ఎన్నికల ద్వారా గెలుచుకున్నామని గుర్తుచేశారు. నిజంగా ప్రజాబలం ఉంటే పి ఎ సి ఎస్ ఎన్నికలు నిర్వహించి గెలిచి సంబరాలు చేసుకోవాలని సవాల్ విసిరారు.

రైతుల పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వానికి కనిపించడం లేదా?

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని ఆల వెంకటేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. దేవరకద్ర నియోజకవర్గంలో రైతు మేళా నిర్వహిస్తున్న సందర్భంగా ఎండిపోయిన పంటలకు ఎకరాకు రూ.30 వేల చొప్పున నష్టపరిహారం ప్రకటించాలని కోరారు. కేవలం కరువు మండలాల ప్రకటనలతో సరిపెట్టకుండా రైతుల చేతికి పరిహారం అందించాలని స్పష్టం చేశారు. వేలాది ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నా ఒక్క ఎకరం కూడా ఎండిపోలేదన్నట్లుగా దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి వ్యవహరిస్తున్నారని విమర్శించారు. భూత్పూర్, మదనాపూర్, కొకుంట్ల మండలాలను కరువు మండలాల జాబితాలో ఎందుకు చేర్చలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులు ఆందోళనలు చేసిన తర్వాతే ప్రభుత్వం స్పందించిందని, అయినప్పటికీ ఇప్పటికీ కరువు మండలాల జాబితాలో తమ ప్రాంతాలకు చోటు కల్పించలేదని ఆరోపించారు.



200 బోర్లు వేసినా నీళ్లు లేని దుస్థితి!

గ్రామాల్లో రైతులు నీటి కోసం పడుతున్న కష్టాలు వర్ణనాతీతమని ఆల ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని గ్రామాల్లో 200కు పైగా బోర్లు వేసినా నీటి జాడ లేదని, మరికొందరు రైతులు పది బోర్లకు పైగా తవ్వించి అప్పుల పాలవుతున్నారని పేర్కొన్నారు. గ్రామాల్లోకి వెళ్లి ఎండిపోయిన పంటలను పరిశీలించే ధైర్యం కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు ఎందుకు లేదని నిలదీశారు. ఆంధ్రప్రదేశ్‌లో వందల కిలోమీటర్ల దూరం కృష్ణా జలాలు తరలిపోతుంటే, కృష్ణా నది పక్కనే ఉన్న పాలమూరు ప్రాంతంలో మాత్రం పంటలు ఎండిపోవడం దురదృష్టకరమన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పంపులను నిరంతరాయంగా ఎందుకు నడపడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు ఎప్పటికి పూర్తి చేస్తారు?

పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తే కరువు పరిస్థితులను కొంతవరకు ఎదుర్కొనే అవకాశం ఉండేదని ఆల పేర్కొన్నారు. ఆరు నెలలు చిత్తశుద్ధితో పనిచేస్తే కరివెన వరకు నీటిని తీసుకెళ్లే అవకాశం ఉందని, కానీ ముఖ్యమంత్రి పర్యటనలు జరిగినా ప్రాజెక్టు పనుల్లో ఆశించిన పురోగతి కనిపించడం లేదని విమర్శించారు. జిల్లా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి కరువు నష్టపరిహారాన్ని ప్రకటించి వెళ్లాలని, ఎండిపోయిన పంటలకు వెంటనే పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వానికి శుభం కార్డు పడే సమయం ఆసన్నమైంది!

ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, రైతుల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఆల వెంకటేశ్వర్ రెడ్డి హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు ముగింపు దశకు చేరుకుందని, ఆ ప్రభుత్వానికి శుభం కార్డు పడే సమయం ఆసన్నమైందని ఘాటుగా వ్యాఖ్యానించారు. సింగిల్ విండో ఎన్నికల నుంచి కరువు పరిహారం వరకు, సాగునీటి ప్రాజెక్టుల నుంచి రైతుల సంక్షేమం వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ మాజీ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.

ప్రజల జీవితాల్లో దీపావళి కొత్త వెలుగులు నింపాలి

- దీపావళిని ఆనందోత్సాహాలతో, సురక్షితంగా జరుపుకోవాలి

- ప్రతి ఇంటా సిరిసంపదలు వెల్లివిరియాలి

- జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

నాగర్ కర్నూల్ నవంబర్ 7 (ప్రజా జ్యోతి బ్యూరో)

చెడుపై మంచి, దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి అని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. దీపావళి పండుగ ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి ఎప్పుడూ విజయం సాధిస్తుందని, ప్రతి ఒక్కరూ ఇతరులకు మేలు చేసే ఆలోచనతో ముందుకు సాగాలని సూచించారు.ప్రజలందరి జీవితాల్లో కష్టాల కారుచీకట్లు తొలగిపోయి, చిరుదివ్వెల వెలుగుల వలే అనునిత్యం సుఖ సంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ ఎంతో ఉత్సాహంగా నిర్వహించుకునే దీపావళి పండుగను ప్రమాదాలకు ఆస్కారం లేకుండా తగిన జాగ్రత్తలు పాటిస్తూ, ఇంటిల్లిపాది ఆనందంగా జరుపుకోవాలని అభిలషించారు.ఏ కాలంలోనైనా, ఎప్పటికైనా చెడుకు తావు ఉండదని, మంచి చేసే వారికి దైవ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందోత్సాహాలను నింపాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో పండుగనుజరుపుకోవాలని ఆకాంక్షించారు.అదేవిధంగా ప్రభుత్వం సూచించిన నిబంధనలను పాటిస్తూ, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా సురక్షితంగా దీపావళి వేడుకలునిర్వహించుకోవాలని జిల్లా ప్రజలకు సూచించారు.ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ప్రతి ఇంటా సిరిసంపదలు, సుఖసంతోషాలు వెల్లివిరియాలని, కోటి ఆనంద దీపాలు వెలగాలని కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ఆకాంక్షించారు.



ప్రజాజ్యోతి

ఆదివారం 08 నవంబర్ 2026

రైతులకు ఎక్కడ అన్యాయము జరిగితే అక్కడ ప్రశ్నిస్తాం

- నువ్వెందుకు మిల్లర్ల యజమానులకు మద్దతు పలుకుతూ మాపై బురద జల్లుతున్నావ్

- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు

నర్వ నవంబర్ 7 ప్రజాజ్యోతి

రైతులకు ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ బిఆర్ఎస్ ప్రశ్నిస్తుంది. మిల్లర్ల యజమానులకు నువ్వెందుకు మద్దతు పలుకుతూ మాపై బురదజల్లే మాటలాడుతున్నావని నర్వ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, నర్వ పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డిలు శనివారం నర్వ మండల కేంద్రంలో నీ టిఆర్ఎస్ నాయకులు దండు అయ్యప్ప స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. నారాయణపేట జిల్లా నర్వ మండలం పాతర్ చెడు గ్రామ శివారులో నూతనంగా ప్రారంభించబడిన జిన్నింగ్ పత్తి మిల్లు వద్ద తూకాల్లో మోసాలు జరుగుతున్నాయని ఇటీవల తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు రైతుల పక్షాన వెళ్లి అక్కటి యజమాన్యాన్ని ప్రశ్నించడం జరిగింది, ఈ ఆందోళన కార్యక్రమాలు పత్రికల్లో రావడంతో జీర్ణించుకోలేని నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నయ్య సాగర్ ఈనెల 5 న నర్వ ఎంపీడీవో కార్యాలయం వద్ద జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు కమిషన్ల కోసం కక్కృతి పడి అనవసరంగా మిల్లు యజమానుల వద్ద ఆందోళన చేయడం ఏంటని చెన్నయ్య సాగర్ తీవ్రంగా మండి పడ్డ పడ్డారు. ఈ వ్యాఖ్యలను ఖండిస్తూ టిఆర్ఎస్ నాయకులు విలేకరుల సమావేశం పెట్టి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చెన్నయ్య సాగర్ ధోరణి మార్చుకోవాలని మాట్లాడడం జరిగింది ఈ సందర్భంగా టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, నర్వ సింగల్ విండో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ, మండలంలోని పత్తి మిల్లులు రైస్ మిల్లు అన్నింటికీ చెన్నయ్య సాగర్ అధ్యక్షుడు అని మాకు తెలవదు. అందుకే పత్తి మిల్లులు రైస్ మిల్లుల వద్ద రైతులకు ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ మేము ప్రశ్నిస్తే, తాను మిల్లు యజమానుల వైపు నుండి అంతా తానై మిల్లుల యజమానుల కు మద్దతు తెలుపుతూ మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని మండిపడ్డారు, తాము రైతుల పక్షాన మిల్లు దగ్గరికి వెళ్లి గిట్టుబాటు ధర కల్పించాలని పాతర్చేడు పత్తి మిల్లు యజమానితో చర్చించడం జరిగింది తప్ప మేము ఎలాంటి కమీషన్ల కోసము అడగలేదని అన్నారు, కమిషన్లు పర్సంటేజీలు ఎవరు తీసుకు ంటున్నారు త్వరలో మీ జాబితా ప్రజల ముందు ఉంచే అవకాశాలు దగ్గరనే ఉన్నాయని వారు ఆరోపిస్తూ మండిపడ్డారు, ఈ మండలానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, ఆధ్వర్యంలో చేసిన సాగునీటి కాలువలతో ప్రస్తుతం నీటి వనరుల పంటలు పండుతున్నాయి అన్నారు. మీ ఆయం లో ఏమి చేశారు, బూత్ పూర్ రిజర్వాయర్ నీళ్లన్నీ కొడంగల్ కు తరలిస్తుంటే చూసుకుంటూ ఉంటున్నారని మండిపడ్డారు, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి ఇంతవరకు కళ్యాణ లక్ష్మి లక్ష రూపాయల తో పాటు లబ్ధిదారులకు తులం బంగారం ఇస్తామని ఏమైందన్నారు ఇలా చెప్పుకుంటూ పోతే మీరిచ్చిన గాలి హామీలు మరెన్నో ఉన్నాయని వారు ఆరోపించారు.



మంత్రిగారి గౌరవాన్ని నిలబెట్టుట కోసము చెన్నయ్య సాగర్ నీ అవినీతి చిట్టాలను బయటపెడతలేమని వారు ఆరోపించారు, ఈ సమావేశంలో టిఆర్ఎస్ మండల నాయకులు దండు అయ్యప్ప, డాక్టర్ శంకర్, బి ఆంజనేయులు, సుధీర్, దండు అజయ్ నర్వ గ్రామ ఉపసర్పంచ్, సేకరియాదవ్, వెంకటయ్య, ఆటో రమేష్, రవి, కాజా ఎల్లంపల్లి నాగరాజు, కావలి కృష్ణయ్య, కొత్తపల్లి అశోక్, బుజ్జన్న, గ్రామాల వి ఆర్ ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ బి ఆర్ ఎస్ ప్రశ్నిస్తుంది

మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు

నర్వ నవంబర్ 7 ప్రజాజ్యోతి

రైతులకు ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ బిఆర్ఎస్ ప్రశ్నిస్తుంది మిల్లర్ల యజమానులకు నువ్వెందుకు మద్దతు పలుకుతూ మాపై బురదజల్లే మాటలాడుతున్నావని నర్వ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, నర్వ పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డిలు శనివారం నర్వ మండల కేంద్రంలో నీ టిఆర్ఎస్ నాయకులు దండు అయ్యప్ప స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. నారాయణపేట జిల్లా నర్వ మండలం పాతర్ చెడు గ్రామ శివారులో నూతనంగా ప్రారంభించబడిన జిన్నింగ్ పత్తి మిల్లు వద్ద తూకాల్లో మోసాలు జరుగుతున్నాయని ఇటీవల తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు రైతుల పక్షాన వెళ్లి అక్కటి యజమాన్యాన్ని ప్రశ్నించడం జరిగింది, ఈ ఆందోళన కార్యక్రమాలు పత్రికల్లో రావడంతో జీర్ణించుకోలేని నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నయ్య సాగర్ ఈనెల 5 న నర్వ ఎంపీడీవో కార్యాలయం వద్ద జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు కమిషన్ల కోసం కక్కృతి పడి అనవసరంగా మిల్లు యజమానుల వద్ద ఆందోళన చేయడం ఏంటని చెన్నయ్య సాగర్ తీవ్రంగా మండి పడ్డ పడ్డారు. ఈ వ్యాఖ్యలను ఖండిస్తూ టిఆర్ఎస్ నాయకులు విలేకరుల సమావేశం పెట్టి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చెన్నయ్య సాగర్ ధోరణి మార్చుకోవాలని మాట్లాడడం జరిగింది ఈ సందర్భంగా టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, నర్వ సింగల్ విండో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ, మండలంలోని పత్తి మిల్లులు రైస్ మిల్లు అన్నింటికీ చెన్నయ్య సాగర్ అధ్యక్షుడు అని మాకు తెలవదు. అందుకే పత్తి మిల్లులు రైస్ మిల్లుల వద్ద రైతులకు ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ మేము ప్రశ్నిస్తే, తాను మిల్లు యజమానుల వైపు నుండి అంతా తానై మిల్లుల యజమానుల కు మద్దతు తెలుపుతూ మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని మండిపడ్డారు, తాము రైతుల పక్షాన మిల్లు దగ్గరికి వెళ్లి గిట్టుబాటు ధర కల్పించాలని పాతర్చేడు పత్తి మిల్లు యజమానితో చర్చించడం జరిగింది తప్ప మేము ఎలాంటి కమీషన్ల కోసము అడగలేదని అన్నారు, కమిషన్లు పర్సంటేజీలు ఎవరు తీసుకుంటున్నారు త్వరలో మీ జాబితా ప్రజల ముందు ఉంచే అవకాశాలు దగ్గరనే ఉన్నాయని వారు ఆరోపిస్తూ మండిపడ్డారు, ఈ మండలానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, ఆధ్వర్యంలో చేసిన సాగునీటి కాలువలతో ప్రస్తుతం నీటి వనరుల పంటలు పండుతున్నాయి అన్నారు. మీ ఆయం లో ఏమి చేశారు, బూత్ పూర్ రిజర్వాయర్ నీళ్లన్నీ కొడంగల్ కు తరలిస్తుంటే చూసుకుంటూ ఉంటున్నారని మండిపడ్డారు, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి ఇంతవరకు కళ్యాణ లక్ష్మి లక్ష రూపాయల తో పాటు లబ్ధిదారులకు తులం బంగారం ఇస్తామని ఏమైందన్నారు ఇలా చెప్పుకుంటూ పోతే మీరిచ్చిన గాలి హామీలు మరెన్నో ఉన్నాయని వారు ఆరోపించారు.



మంత్రిగారి గౌరవాన్ని నిలబెట్టుట కోసము చెన్నయ్య సాగర్ నీ అవినీతి చిట్టాలను బయటపెడతలేమని వారు ఆరోపించారు, ఈ సమావేశంలో టిఆర్ఎస్ మండల నాయకులు దండు అయ్యప్ప, డాక్టర్ శంకర్, బి ఆంజనేయులు, సుధీర్, దండు అజయ్ నర్వ గ్రామ ఉపసర్పంచ్, సేకరియాదవ్, వెంకటయ్య, ఆటో రమేష్, రవి, కాజా ఎల్లంపల్లి నాగరాజు, కావలి కృష్ణయ్య, కొత్తపల్లి అశోక్, బుజ్జన్న, గ్రామాల వి ఆర్ ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం: మంత్రి వాకిటి శ్రీహరి

- అర్హులైన ప్రతి పేద కుటుంబానికి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

కృష్ణ నుంచి గురజాల వరకు

- రూ. 2.40 లక్షలతో నిర్మించిన బీటి రోడ్డును ప్రారంభించిన మంత్రి వాకిటి శ్రీహరి







కృష్ణా మండలం నవంబర్ 07 (ప్రజా జ్యోతి):

రాజకీయాలకు అతీతంగా ప్రతి గ్రామానికి అభివృద్ధి అందలనేదే ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యమని కేవలం ఎన్నికల వరకే పరిమితం కావాలని, ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు. కృష్ణా మండలంలో మంత్రి వాకిటి శ్రీహరి పర్యటనలో భాగంగా ముందుగా టైరోడ్ లోని తెలంగాణ తల్లి విగ్రహాన్ని కి మంత్రి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు కార్యకర్తలతో కలిసి మండలంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారుమరియు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే ప్రజాప్రతినిధుల బాధ్యతని స్పష్టం చేశారు.గురజాల గ్రామంలో కృష్ణ నుంచి గురజాల వరకు సుమారు రూ.2.40 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన బీటీ రోడ్డును మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించారు. అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో గురజాల గ్రామానికి రోడ్డు నిర్మాణం పూర్తి చేసిన తర్వాతే గ్రామంలో అడుగుపెడతానని హామీ ఇచ్చానని, ఆ మాట ప్రకారం 14 నెలల్లోనే రోడ్డు పనులను పూర్తి చేయించి ప్రజలకు అందు బాటులోకి తీసుకువచ్చామని మంత్రి తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధిలో గురజాల రోడ్డు పనులకు ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని పేర్కొన్నారు.మక్తల్ నియోజకవర్గం చిన్న ప్రాంతమైనప్పటికీ రోడ్లు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి సుమారు రూ.35 కోట్ల నుంచి రూ.40 కోట్ల వరకు నిధులు కేటాయించి పనులను వేగవంతం చేస్తున్నామని వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడితేనే ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందుతాయని అన్నారు.సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి రాజకీయ వివక్షకు తావులేదని మంత్రి స్పష్టం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ అనే తేడా లేకుండా పేదరికమే ప్రామాణికంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇళ్లను మంజూరు చేశామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రజలందరి ప్రభుత్వమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు కేటాయించే కేవలం నిధులు కూడా ప్రజలు చెల్లించే పన్నుల నుంచే వస్తాయని వివరించారు. రాష్ట్రాల హక్కులు, నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.ఛత్రపతి శివాజీ మహారాజ్ వంటి మహనీయుల విగ్రహాల ఆవిష్కరణలు, గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో రాజకీయాలు చేయడం సమంజసం కాదని మంత్రి అన్నారు. మహనీయుల ఆశయాలను గౌరవిస్తూ, గ్రామాల అభివృద్ధి కోసం వ్యక్తిగత విభేదాలు, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, అభివృద్ధి మరియు సంక్షేమాన్ని సమాన ప్రాధాన్యతతో ముందుకు తీసుకెళ్లడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు విజప్ప గౌడ మాజీ అధ్యక్షులు రాజప్ప గౌడ,మండల యూత్ నాయకులు సర్పరజ్, పల్లె సురేష్, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వాకిటి నారాయణ,కాడ్రు తమ్మప్ప,అరవింద్ రెడ్డి,రామకృష్ణ గౌడ్, స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.3

ప్రకృతి పరిరక్షణపై విద్యార్థుల అవగాహన ర్యాలీ..

ఇంటింటికీ వెళ్లి ఎలినో విపత్తులపై ప్రజలకు అవగాహన..

హైదరాబాద్ చౌరస్తాలో ర్యాలీ.. నీటి పొదుపు, చెట్ల సంరక్షణ, ఆర్థిక క్రమశిక్షణపై సందేశం..





కల్వకుర్తి నవంబర్ 7,(ప్రజా జ్యోతి):

ఎన్నర్ స్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రకృతి పరిరక్షణ, ఎలినో విపత్తుల వల్ల ఎదురయ్యే సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా విద్యార్థులు ఇంటింటికీ తిరుగుతూ ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే నష్టాలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు.అనంతరం విద్యార్థులు ర్యాలీగా బయలుదేరి హైదరాబాద్ చౌరస్తాలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని, అవసరాలకు మాత్రమే డబ్బు ఖర్చు చేయాలని, విచ్చలవిడిగా చెట్లను నరికివేయడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతిని అనేక నష్టాలు సంభవిస్తాయని విద్యార్థులు ప్రజలకు వివరించారు. ప్రకృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నరసింహారెడ్డి, ప్రిన్సిపాల్ అనిత, వైస్ ప్రిన్సిపాల్ నవీన్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జన్మదిన వేడుకలకు ఆహ్వానం

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిద్దాం

ఉట్కూర్ నవంబర్ 07 (ప్రజాజ్యోతి)

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి గారి ఆదేశాల మేరకు, ఊట్కూర్ మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రతి ఒక్కరూ తమ తమ గ్రామాల్లో సీఎం గారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని కోరుతున్నాము.ఊట్కూర్ మండల కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమాలు:వేదిక: శ్రీరామ్‌నగర్ బస్టాండ్ సమీపంలోని ఆంజనేయ స్వామి ఆలయంసమయం: ఉదయం 8:00 గంటలకుఆంజనేయ స్వామి ఆలయంలో,ప్రత్యేక,పూజలు.కేక్ కటింగ్ కార్యక్రమం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్‌లు, పండ్ల పంపిణీ కావున ఊట్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు ప్రతి ఒక్కరూ ఉదయం 8 గంటలలోపు బస్టాండ్ ఆంజనేయ స్వామి ఆలయం వద్దకు చేరుకొని ఈ జన్మదిన వేడుకలను విజయవంతం చేయవలసిందిగా మనస్ఫూర్తిగా కోరుతు మీ ఉట్కూరు మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూర్య ప్రకాశ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల్ అధ్యక్షుడు కోరం మహేష్ కుమార్ రెడ్డి ఎండి జలాల్ మైనార్టీ మండల అధ్యక్షులు కొంకు లింగం ఉట్కూరు టౌన్ అధ్యక్షులు. ఈ వేడుకలను విజయవంతం చేయాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాము.



నేడే ఆనందరవళి దీపావళి!





నాగర్ కర్నూల్ : నవంబర్ 07 (ప్రజాజ్యోతి)

దసరా సరదాల ఆనందహేళకు పరాకాష్ట!ఆతర్వాత 20 రోజుల తరువాత వచ్చే పండుగ దీపావళి.భారతయ సంస్కృతి సంప్ర దాయాలను ప్రతిబిబించే వేడుక దీపావళి.దీపావళికి ఉపదేశ గ్రంధాలలో భగవద్గీతకు ఎంత ఖ్యాతి ఉందో దీపావళి పండుగకు అంతే ఖ్యాతి ఉంది.భారతదేశంలో ఒక్కొక్క పండుగకు ఒక్కొక్క ప్రధాన్యత ఉంటుంది,కానీ దీపావళికి మాత్రం అన్ని ప్రాంతాలవారు సంతోషంగా జరుపుకుంటారు.భారతదేశంలోని పశ్చిమ,ఉత్తర ప్రాంతాల ప్రజలు ఈ పండుగను బాద్రపద మాసంలోని చివరి మూడు రోజులు ధనత్రయోదశి నరక చతుర్దశి దీపావళి గాను,ఆశ్వయుజ మాసంలోని తొలి రెండు రోజులు బలి పౌర్ణమి మాతృ విద్యా గాను జరుపుకుంటారు.వీటిలో ప్రతిదానికి పౌరాణి కమైన,సాంప్రదాయకమైన కథలు ఉన్నాయి.నరక చతుర్దశికి తమిళనాడులో ప్రత్యేక ప్రాముఖ్యతను ఇస్తారు,పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో అశ్వయుజ అమావాస్య నాడు దీపావళిని కాళీ పూజగా నిర్వహిస్తారు.దీపా నామ్ అవళి అనేది దీపావళికి నివృత్తి అంటే దీపాల వరుసఅని అర్థం దీనినే కౌముది ఉత్సవం దీపాలిక ఉత్సవం,దివ్వల పండుగ అనే పేర్లున్నాయి.చీకట్లను తొలగించి చైతన్య దీప్తులను ఆనందోత్సవమైన దీపావళి పండుగను పరబ్రహ్మ స్వరూపంగా భావించారు ఋషులు.తమసోమా జ్యోతిర్గమయా అన్నది వేదం బాహ్యమైన చీకట్లనే కాకుండా అంతర్గతంగాఉన్న తమ గుణాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదించి వెలుగుబాటలో ప్రసరింపజేసేదిగా దీపావళిని ప్రస్తుతించారు.దీపావళి పండుగకు ఆధ్యాత్మిక, పురాణ, ఇతిహాస,సామాజిక, సాంస్కృతిక ప్రధాన్యత ఉంది.ఆది అంశకులు ఏకతాటిపైకి తెచ్చి పంచాయుత పూజా విధానాన్ని ఏర్పరిచారు. అందులో కాలాగ్ని స్వరూపుడైనా స్కంధుడికి చోటుకల్పించలేదని, అందుకు ప్రతీకగా జ్యోతి ప్రజ్వలనం అనేది విధిగాప్రవేశపెట్టారు.ఏ పూజచేసినా జ్యోతి ప్రజ్వలనతో ఆరంభం అవుతుంది. పంచ భూతాలలో ముఖ్యమైన అగ్నికి సంకేతం దీపారాధన సూర్యుడిలో ఉండేది అగ్ని అది లేకపోతే జగత్తు లేదు,సూర్యారాధనలో అగ్ని ఆరాధన అంతర్భాగం,అదేవిదంగా పంచభూత లింగాలలో కరుణాచలేశ్వరుడి అగ్ని లింగం ప్రాధాన్యం,జగత్ ప్రాధాన్యం జగద్వితం దీపాన్ని అత్యున్నత గుణాలకు ప్రత్యేకగా కూడా పూర్వీకులు ఉదహరించిన సందర్భాలు అనేకం.శ్రీరాముడిని రఘుకు రత్న దీ పంగా వర్ణించాడు వాల్మీకి.లోకైక దీపం అనేది శ్రీ సూక్తంలో మహాలక్ష్మి వర్ణన.తెలుగు ప్రాంతాలలో కర్ణాటకలో రెండు రోజుల పాటు నరక చతుర్దశిని దీపావళిని జరుపుకుంటారు.దీపావళి రోజు ప్రతి ఇల్లు మంగళతోరణాలతో రంగవల్లులతో అలంకరిస్తారు. అందరూ వేకువ జామున లేసి అభ్యంగన స్థానాలు ఆచరించి,ఇష్టదైవాన్ని పూజిస్తారు.సధ్యా సమయంలో వీధి గుమ్మానికి ఇరువైపులా ప్రమిదలతో దీపాలను పెడతారు,రెండవ రోజు దీపావళి పండుగను జరుపుకుంటారు.భారతీయులందరూ జరుపుకునే ముఖ్యమైన పర్వదినమైన దీపావళి తొలినాటి మాదిరిగానే నువ్వుల నూనెతో అభ్యంగన స్నానంచేసి నూతన వస్త్రాలు ధరించి పూజా మందిరంలో తులసికోటదగ్గర దీపాలను వెలిగించి ఇష్టదేవతా ప్రస్థానంచేసి ఆలయాలను సందర్శించి పితృ దేవతలకు తర్పణాలు వదలిన అనంతరం విందు భోజనాలుచేసి ప్రదోష సమయంలో ఇల్లు, వాకిలి చిమ్మి,కల్లాపు చెల్లి ముగ్గులను పెట్టి పూజా మందిరంలో లక్ష్మి ప్రతిమను ఆరాధించి వివిధ నైవేద్యాలు పెట్టి ప్రమిదలలో దీపాలు వెలిగిస్తారు.ఆ దీపాల వరుసలను ప్రతి గుమ్మం ముందు అలంకరించి పెద్దలు,పిల్లలు ఆనందోత్సాహాలతో బాణాసంచా వెలిగిస్తారు.ఈ దీపోత్సవం మహాలయ ప క్షంలో భూలోకానికి వచ్చిన పితృదేవతలు తిరిగి స్వర్గానికి వెళ్లడానికి వెలుగు చూపించారనే అభిప్రాయం కూడా ఉంది.రాత్రి ఇంటిని శుభ్రంచేసి ఊడ్చిన చెత్తా-చెదారాన్ని వీధులలో పడేస్తారు.దీన్ని ఇంటిలోఉన్న లక్ష్మీని ఇంటి నుంచి బయటకు పంపించే క్రమంగా భావిస్తారు.మనుసటి రోజు నుంచి శివ-కేశవుల ప్రత్యేకమైన కార్తీక మాసం మొదలవుతుంది.

చిన్నంబావి జర్నలిస్టులతో పండుగ ఆనందం పంచుకున్న బీజేపీ నాయకులు

- పత్రిక విలేకరులు, మీడియా మిత్రులకు పండుగ శుభాకాంక్షలు..

- ఏటా కొనసాగుతున్న మిఠాయిల పంపిణీ ఆనవాయితీ

చిన్నంబావి, నవంబర్ 7 (ప్రజాజ్యోతి)

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని చిన్నంబావి మండలంలోని పత్రికా విలేకరులు, మీడియా మిత్రులకు బీజేపీ కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఏల్లేని సుధాకర్ రావు పంపించిన మిఠాయిలు పంపిణీ చేశారు. శనివారం మండల కేంద్రంలో బీజేపీ నాయకులు పాత్రికేయులకు మిఠాయిలు అందజేసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.ఏల్లేని సుధాకర్ రావు తరఫున బీజేపీ చిన్నంబావి మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య, నాగర్‌కర్నూల్ జిల్లా జనరల్ సెక్రటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి, మండలం ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్, గోపి నాయుడు, తదితరులు పత్రికా విలేకరులకు మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏల్లేని సుధాకర్ రావు తరఫున మీడియా మిత్రులందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఏటా దీపావళి సందర్భంగా చిన్నంబావి మండలంలోని పత్రికా విలేకరులు, మీడియా మిత్రులకు మిఠాయిలు పంపిణీ చేసి పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ ఏడాది కూడా ఆ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ జర్నలిస్టులతో ఆత్మీయతను పంచుకున్నారు.



చిన్నంబావిలో మొదలైన దీపావళి సందడి..

- ఎల్‌నినో ప్రభావంతో పంటలు ఎండిపోవడంతో రైతుల్లో నిరాశ..

పండుగపై ఆర్థిక ఇబ్బందుల ప్రభావం

- గతేడాది ఉత్సాహం.. ఈసారి అంతంత మాత్రమే

చిన్నంబావి, నవంబర్ 07 (ప్రజాజ్యోతి)

దీపావళి పండుగ వచ్చిందంటే చాలు.. పల్లెల్లో పండుగ సందడి, మార్కెట్లలో కొనుగోలుదారుల హడావుడి, ఇళ్లలో దీపాల వెలుగులు కనిపించేవి. కానీ ఈసారి చిన్నంబావి మండల కేంద్రంలో పండుగ కళ కొంత తగ్గినట్లు కనిపిస్తోంది. ఓ వైపు పూలు, టపాసుల కొనుగోళ్లతో మార్కెట్లు క్రమంగా కళకళలాడుతుండగా.. మరోవైపు పంట నష్టాలతో రైతుల ఇళ్లలో పండుగ ఉత్సాహం తగ్గింది. ఎల్‌నినో ప్రభావంతో వరి, మొక్కజొన్న, మినప, ఉల్లి పంటలు ఎండిపోవడం.. సాగునీరు అందక పంటలు చేతికందకపోవడంతో అన్నదాతలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో గతంలో మాదిరిగా దీపావళి పండుగకు పెద్దగా ఖర్చు చేయలేని పరిస్థితి నెలకొంది. పండుగ సమీపిస్తున్నా మార్కెట్లలో ఆశించిన స్థాయిలో కొనుగోళ్లు లేకపోవడం పరిస్థితికి అద్దం పడుతోంది. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని మార్కెట్లలో పూలు, పూజా సామగ్రి, వస్తువుల విక్రయాలు కొనసాగుతున్నాయి. పండుగ రోజున ఇళ్ల ముందు దీపాలు వెలిగించి, పూజలు నిర్వహించేందుకు ప్రజలు ప్రమిదలు, పూజా సామగ్రి కొనుగోలు చేస్తున్నారు. ముఖ్యంగా రంగురంగుల బంతిపూలకు మార్కెట్లో డిమాండ్ పెరిగింది. కిలో బంతిపూలు రూ.80 నుంచి రూ.100 వరకు విక్రయిస్తున్నారు. వ్యాపారులు దుకాణాలను బంతిపూలతో అలంకరించి విక్రయాలు సాగిస్తున్నారు. పండుగకు అవసరమైన వస్తువులు కొనుగోలు చేసేందుకు గ్రామాల నుంచి ప్రజలు మండల కేంద్రానికి



చేరుకుంటున్నారు.టపాసుల దుకాణాల వద్ద సందడి మరోవైపు మండల కేంద్రంలో టపాసుల దుకాణాలు ఏర్పాటు కావడంతో చిన్నారుల సందడి మొదలైంది. తల్లిదండ్రులతో కలిసి పిల్లలు పటాకులు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. వివిధ రకాల టపాసులు, రంగురంగుల చిచ్చుబుడ్లు, మతాబులు, కాకరపువ్వొత్తులు కొనుగోలు చేస్తున్నారు. పండుగకు ముందు కొనుగోళ్లు క్రమంగా ఊపందుకుంటుండటంతో వ్యాపారులు ఆశలు పెట్టుకున్నారు. అయితే గతంలో దీపావళి సందర్భంగా మార్కెట్లు వినియోగదారులతో కిటకిటలాడేవి. ఈసారి మాత్రం కొనుగోళ్లు కొంత మందకొడిగా సాగుతున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు.అన్నదాతల ఆశలపై నీళ్లు దీపావళి పండుగ ఆనందంగా జరుపుకోవాల్సిన సమయంలో రైతుల



పరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఎల్‌నినో ప్రభావంతో పంటలు ఎండిపోవడం, సాగునీటి కొరత కారణంగా దిగుబడులు తగ్గే పరిస్థితి ఏర్పడింది. పెట్టుబడులు పెట్టి పంట సాగు చేసిన రైతులకు ఆశించిన ఫలితం దక్కకపోవడంతో ఆర్థికంగా నష్టపోయారు. దీంతో పండుగ ఖర్చులకు సైతం ఆచితూచి వ్యవహరించాల్సిన పరిస్థితి నెలకొంది. పండుగ వెలుగులు మార్కెట్లలో కనిపిస్తున్నా.. పంట నష్టాలతో అన్నదాతల జీవితాల్లో మాత్రం నిరాశ అలుముకుంది. మొత్తంగా చిన్నంబావిలో దీపావళి సందడి మొదలైనప్పటికీ రైతుల కష్టాలు పండుగ ఉత్సాహాన్ని కొంత మేర తగ్గించాయి.

యాదవుల ఐక్యతే లక్ష్యం.. సంఘం బలోపేతమే ధ్యేయం!

- అఖిల భారత యాదవ మహాసభ కల్వకుర్తి తాలూకా నూతన కార్యవర్గం ఎన్నిక...

- తాలూకా అధ్యక్షుడిగా జక్కుల జంగయ్య యాదవ్

- వివిధ మండలాలకు కొత్త సారథులు

కల్వకుర్తి నవంబర్ 7,(ప్రజా జ్యోతి):

కల్వకుర్తి అఖిల భారత యాదవ మహాసభ కల్వకుర్తి తాలూకాలో నూతన కార్యవర్గం కొలువుదీరింది. యాదవుల ఐక్యత, హక్కుల పరిరక్షణ, సామాజిక అభివృద్ధే లక్ష్యంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర యాదవ సంఘం పర్యవేక్షణలో రాష్ట్ర కార్యదర్శి రవీందర్ యాదవ్, నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు లాలు యాదవ్, కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ్ యాదవ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు.ఈ ఎన్నికల్లో కల్వకుర్తి తాలూకా అధ్యక్షుడిగా జక్కుల జంగయ్య యాదవ్‌ను, గౌరవ అధ్యక్షుడిగా వంగూరు మండలానికి చెందిన యాదవ నాయకుడిని ఎన్నుకున్నారు. మండలాల అధ్యక్షులుగా వంగూరు నుంచి సౌదముపల్లి పుల్లయ్య యాదవ్, వెల్దండ నుంచి తానేష్ యాదవ్, కల్వకుర్తి నుంచి లింగం తిరుపతి యాదవ్, ఊర్కొండ నుంచి శ్రీనివాస్ యాదవ్‌లను ఎంపిక చేశారు.

ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యం



ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యాదవులంతా కుల, ప్రాంతీయ విభేదాలకు అతీతంగా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. సంఘాన్ని కేవలం పేరుకే పరిమితం చేయకుండా యాదవుల హక్కుల సాధనకు, విద్యా, సామాజిక, ఆర్థిక అభివృద్ధికి వేదికగా తీర్చిదిద్దాలని సూచించారు. నూతన కార్యవర్గం ప్రతి ఒక్కరినీ కలుపుకొని సంఘం బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు పెద్దయ్య యాదవ్, రుక్మయ్యయాదవ్, శివయ్య యాదవ్,సుధీర్ యాదవ్, బాలకృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

11న కవయిత్రి మొల్లమాంబ విగ్రహ భూమిపూజ

వనపర్తి, నవంబరు 7 (ప్రజాజ్యోతి):

వనపర్తి జిల్లా కేంద్రంలో ఈ నెల 11న మహాకవయిత్రి మొల్లమాంబ విగ్రహ ప్రతిష్ఠాపనలో భాగంగా భూమిపూజ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి జిల్లాలోని కుమ్మరులంతా కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద సంఖ్యలో హాజరై కుల ఐక్యతను చాటాలని సంఘం నాయకులు కోరారు. ఇందులో భాగంగా శనివారం కొత్తకోట, మదనపురం, ఆత్మకూరు మండల కేంద్రాల్లో సంఘం నాయకుల ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించి కార్యక్రమంపై చర్చించారు. ఈ సమావేశాల్లో మండల అధ్యక్షులు సత్యం, శ్రీనివాసులు, గౌరవ అధ్యక్షుడు డాక్టర్ నరేష్, యువజన సంఘం అధ్యక్షులు మేఘశ్యామ్, ఈశ్వర్ పాల్గొన్నారు. కౌన్సిలర్ పరుశురాం, సంఘం పట్టణ గౌరవ అధ్యక్షులు కొండన్న, మన్యం, తిరుపయ్య, రవి, నర్సింహులు, వాసు తదితరులు పాల్గొన్నారు.



మొదలైన దీపావళి సందడి!

- బంతిపూలకు పెరిగిన డిమాండ్

- టపాసులు కోనేందుకు సందడి చేసిన చిన్నారులు

నాగర్ కర్నూల్ : నవంబర్ 07 (ప్రజా జ్యోతి)

దీపావళి పండుగ సందర్భంగా శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంతో పాటు నాగర్ కర్నూల్ మండల పరిధిలోని గ్రామాలలో పండుగసందడి







మొదలైంది.జిల్లా కేంద్రంలోని గ్రీడామైదానంలో ఏర్పాటుచేసిన టపాకాయల దుకాణాలలో,మార్కెట్లలోని పూల దుకాణాలలో పూలు,పూజా సామగ్రి,ఇతర వస్తువుల విక్రయాలతో జిల్లాకేంద్రం సందడిగా మారింది.ప్రత్యేకంగా రంగురంగుల బంతి పూలకు మార్కెట్లలో డిమాండ్ పెరగడంతో కిలో బంతిపూలు 80 నుంచి 100 రూపాయల వరకు విక్రయిస్తున్నారు.పండుగకు అవసరమైన వస్తువులను,పాకాయలను కొనుగోలు చేసేందుకు ప్రజలు జిల్లా కేంద్రాని కి రావడంతో దుకాణాలవద్ద సందడి నెలకొంది.త ల్లిదండ్రులతో కలిసి పిల్లలు పటాకులు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతూ వివిధరకాల టపాసులు,రంగురంగుల చిచ్చు బుడ్లను కొనుగోలు చేశారు.

బాలికల రక్షణకు పోలీసుల భరోసా.....

నంచర్ల జిల్లా పరిషత్ పాఠశాల ల లో

విద్యార్థి నులకు అవగాహన కార్యక్రమం

మహమ్మదాబాద్ నవంబర్ 07(ప్రజా జ్యోతి)

మండల పరిధి లోని నంచర్ల జిల్లా పరిషత్ పాఠశాల లో మహబూబ్నగర్ జిల్లా ంజూ శ్రీమతి జానకిxూూ ఆదేశాల మేరకు మహమ్మదాబాద్ పోలీస్ సిబ్బంది,సురక్ష కళా బృందం, షీ టీం మరియు ూనుఖ టీం సంయుక్తంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థినులు యుక్త వయసులో ఆకర్షణ లకు లోను





జాగ్రత్త గా దూరంగా ఉండాలని సూచించారు. చదువు పట్ల దృష్టి పెట్టి క్రమ శిక్షణతో చదువుకోవాలన్నారు. సామాజిక రక్షణలో భాగంగా గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మరియు ఫోక్సో చట్టం 2012 పై అవగాగాహన కల్పించారు. బాల్య వివాహాల కలిగే జరిగే నష్టాల గురించి వివరించారు.సోషల్ మీడియా లో అప చితుల రిక్వెస్ట్ లు, వీడియో కాల్స్,పరిచయం లేని వ్యక్తులకు ఫోటోలు షేర్ చేయవద్దని ఆన్లైన్ వేధింపులు ఎదురైతే తల్లి దండ్రులు, ఉపాధ్యాయుల కు లేదా పోలీసులకు నిర్భయంగా పిర్యాదు చేయాలని అన్నారు. బాలికలు మనోధైర్యంగా ఉండాలని ఆత్మ విశ్వాసం తో మెలగాలని నచ్చని విషయాలకు "నో "చెప్పడం అలవార్చుకోవాలని పోలీసులు తెలిపారు. మానవ అక్రమ రవాణా, అక్రమ దత్త త వంటి నేరాల పట్ల అప్రమత్తం గా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సురేందర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, ూనుు టీం ూూx సక్రీ బాయి, షీ జూఇ అనురాధ,సురక్ష కళా బృందం సభ్యులుఎజ డి రాములు,బాలరాజ్ మరియు విద్యార్థి నులు, సిబ్బంది పాల్గొన్నారు.